# బావ మరుదులు

## సాంసారిక హాస్యం

**మునిమాణిక్యం నరసింహారావు**



సాంసారిక హాస్యము అంటే సంసార సంబంధమైన హాస్యము. భార్యాభర్తలు, వదినా మరదళ్లు, బావా మరుదులు ఒకరిపై ఒకరు విసురుకునే ఛలోక్తులు, సరసోక్తులు, వక్రోక్తులు మొదలైన ఉక్తి విశేషాలతో కూడిన రసవంతమైన వాగ్వ్యాపారమే సాంసారిక హాస్యము.

కోర్టులో వాద్దాయీలుగాని, న్యాయాధిపతులుగాని ఎప్పుడైనా హాస్యంగా మాట్లాడవచ్చు. హాస్యప్రవృత్తి కలవారు ఎక్కడున్నా సమయం చిక్కితే ఒక్క విసురు విసరకుండా వూరుకోరు.

ఒకడు ఒకే యింటికి రెండుసార్లు కన్నం వేశాడట.—ఆ దొంగను న్యాయస్థానానికి విచారణకై తీసుకొనివచ్చారు. "ఒకే ఇంటికి రెండుసార్లు ఎందుకు కన్నం వేశావు?" అని అడిగితే, నిందితుడు:- "బాబూ! ఈ రోజుల్లో ఇంగ్లీకొరత ఏర్పడ్డదీ అన్నమాట తమకు తెలియంది కాదు గదా!"... అన్నాడు. ఇల్లాంటిది న్యాయస్థానాలకు చెందిన హాస్యము.

ఇదే విధంగా రోగులు డాక్టరుతోగాని, డాక్టరు రోగులతోగాని హాస్యంగా మాట్లాడితే అది మెడికల హ్యూమర్ అంటారు.

ఇల్లాగే వివిధ జీవిత రంగాలకు సంబంధించిన హాస్యపు పలుకులు ఉండనే ఉంటవి. అన్నిటిలోకి సర్వజనానుభవ వేద్యమైనది, ప్రతివానికి అతి సన్నిహితమైనది ఈ సాంసారిక హాస్యం; అన్నిటిలోకి ఉత్తమమైనది రమణీయమైనది కూడా...

బావ మరదుల మధ్య హాస్యం సంప్రదాయసిద్ధము. అది వారిద్దరకును మధ్యగల సన్నిహితత్వాన్ని, సమాదిగణను సూచించేదిగా వుంటుంది; ఒకరిపై ఒకరికిగల అనురాగాన్ని సూచించేదిగా కూడా ఉంటుంది. ఇందులో ద్వేషానికి తావులేదు.

బావతో హాస్యం ఆడటమూ, వేళాకోళం చేయడమూ పూర్వం నుంచీ వున్నదే. అయితే, పూర్వపు రోజులలో కొంత మొగటుగాను, మోటుగాను ఉంది ఈ హాస్య వ్యాపారం.—

బావగారు నిద్రపోతున్న సమయంలో, ఆయన జుట్టుకూ, మంచం నవారుకూ ముడి వేయడమూ, తమలపాకులలో చింతగింజ పెట్టి ఇవ్వడమూ, పడుకొనే పక్కపైన కనపడకుండా పల్లెరుకాయలు పోయడమూ మొదలైన చిలిపిచేష్టలవల్ల కొంత వినోదాన్ని సాధించేవారు.

ఇదంతా చేష్టలను ఆశ్రయించుకొనిన హాస్యం. బావామరుదుల మధ్య నడిచే హాస్యము చాలావరకుచేష్టానుగతంగానేవుంటుంది. బావ మరుదులు ఇద్దరూ నాగరీకులు, సంస్కృతి కలవారు, అయినప్పుడు ఆ హాస్యం వాగ్గతమై ఉత్తమ స్థాయికి చెందినది అవుతుంది.

ఏదోఒక కొంటెపనిచేసి, అవతల మనిషిని ఏడ్పించడము సులభం; హృదయాన్ని గిలిగింత పెట్టగలయట్టి హాస్యపు పలుకు పలకడమూ కష్టమే.

బావ మరదుల హాస్య ప్రసంగాలలో జుగుప్సాకరము కానట్టి, వికార రహితమైనట్టి ఉత్తమ హాస్యం జనించేందుకు అవకాశమున్నది.

ఇట్టి ఉత్తమ హాస్యం వాగాశ్రయం కావచ్చు, లేదా, క్రియాశ్రయం కావచ్చు. మా బావమరిది వేషాన్ని గురించి వర్ణించి నవ్వించడానికి ఏమాత్రమూ ఆస్కారం లేదు. చక్కని దుస్తులు వేసుకొంటాడు; చక్కగా హాస్యంగా మాట్లాడుతాడు. బావమరిది అన్నవాడు ఎక్కడైనా అంతే. బావకంటే మరిదే అన్నివిధాల మెతుగ్గా కనపడుతూ వుంటాడు.

బావ మరదులు అన్న జాతి మనుష్యులు—ఆజాతి వృద్ధి పొందుగాక!—సంస్కారం కలవారై, ఇంట్లో ఇల్లాళ్ళకు అత్యంత సన్నిహితులూ, ప్రేమపాత్రులూ అయి, తమ తమ తోడబుట్టినవారితో కలిసి బావలను హాస్యమాడుతూ వుంటారు. ఈ వ్యాపారంలో తోడబుట్టిన వానికి ఇంటి ఇల్లాలు ఎప్పుడూ తోడు నీడగా ఉంటూ, అతడు పాడే పాటకు పక్కవాయిద్యం వాయిస్తూ, వుంటుంది. అప్పా తమ్ముళ్లు ఇద్దరూ కలిసి బావగారిని రెండుప్రక్కలా వాయిస్తూ, హేళనచేస్తూ, వేళాకోళం చేస్తూ ఒకొకప్పుడు ఆనందాన్ని మరికొన్ని సమయాలలో కించిత్తుగా మనఃక్లేశాన్ని కలిగిస్తూ ఉంటారు. ఒకప్పుడు వీరిద్దరికితోడు మరదలుపిల్ల కూడా ఉంటుంది. అప్పుడు వీళ్లు ముగ్గురూ మాట్లాడే హాస్యపు పలుకులతోనూ, చేసే అల్లరులతోనూ ఇల్లు స్వర్గఖండమై పోతుంది.

బావ మరిది కొంత సంస్కారం కలవాడైతే, అదొక రకం హాస్యం వస్తుంది. మా బావ మరిది ఒకసారి వచ్చి, ఒగరుస్తూ, ఆయాసపడుతూ మేడమీది నుంచి క్రిందికి రెండుమూడు మెట్లు ఒక్కసారి, దూకుతూ వచ్చాడు. నేనూ మా ఆవిడా మాట్లాడుకొంటున్నాము. వాడిరాక పద్ధతిని, వాడి ముఖ కవళికను, ఆ దూకుడునూ, ధూంధాంను చూచి ఎవరినో కొట్టివచ్చాడను కొన్నాము. నే ఆశ్చర్యపోయినాను. వాళ్ల అక్కయ్య అదుర్దాపడ్డది; "ఏమిట్రా! ఏంజేసి వచ్చావు" అన్నాను. వాడు భీభత్స భయానక రసాలను ప్రదర్శిస్తూ, "చంపేశాను!" అని వైరివీర సంహారము చేసినట్లు చూశాడు.

"ఏమిట్రా! ఏం చంపావు?" అన్నాను. దానికి సరియైన సమాధానం చెప్పకుండా, "చంపక వూరుకుంటానికి నేనేమీ పిరికి పందను కాను. అందులో నాశరీరాన్ని బావ లాంటి ఆయుధంతో గుచ్చి, రక్తం కారే లాగున చేస్తే నేను నోరుమూసుకొని ఊరుకొనేదా! కళ్లు మూసుకొని పడుకొనేదా?" అన్నాడు, కళ్లు ఎర్రచేసి చూస్తూ.

కాస్త ఆయాసం తీర్చుకొని, మళ్లీ ఇల్లాగ అన్నాడు: "అవును బావా! నేను బాధ పడుతూ తలదిండులో దూర్చి, ఆ బాధ పోట్లను సహిస్తూ ఉండలేక పోయాను! విరోధిపై పడ్డాను. విరోధి నాకు అందకుండా అక్కడ నుంచి ఇక్కడకూ, ఇక్కడనుంచి అక్కడకూ గంతులు వేసి, నాకు చిక్కక, నా ఆయుధానికి గురిగాక, నన్ను నానా తిప్పలూ పెట్టడం జరిగింది. చివరకు సర్వనాశనం అయింది. ఒక్కగట్టిదెబ్బతో శత్రువు గిలగిల కొట్టుకొని చావడం జరిగింది. శత్రునాశనం అయింది. ఇహ, హాయిగా నిద్రపోతాను. శత్రువు బొందిలో ప్రాణమున్నంత వరకూ నాకు నిద్రపట్టలేదు. చంపేశాను, బాదేశాను నా రక్తం శత్రువు కళ్లజూస్తే, నేను శత్రువు రక్తం అంతటా చిమ్మేశాను. నాకసి తీరింది."

"ఏమిటిరా? ఏమి చంపావురా? మమ్ములను పిలువక పోయినావా? ఎక్కడ చంపావు?" అన్నాను నేను ఆదుర్దాగా.

"నా గదిలోనే చంపాను. చూస్తే నీకే తెలుస్తుంది. నేను కాస్త అలావెళ్లి, కాఫీ తాగివస్తాను. అని అరచి పెద్దపెద్ద అంగలు వేసుకొంటూ వెళ్లిపోయాడు." వట్టి తొందరపాటు స్వభావం కలవాడు, చూద్దాంరా..." అన్నాను. ఆమే, నేనూ మేడపైకి వెళ్లి, వాడి గదిలో చూశాము. అక్కడ చచ్చిన వాళ్ళు ఎవరూ కనపడలేదు."

మా ఆవిడ అంతటా కలయాజూచి,— "అవునండోయ్! పాపం అన్యాయంగా చంపాడండీ!" అంటూ, అటు చూస్తున్నది. "అవిగో ప్రక్కపైన చచ్చినవన్నీ, ఈగలు, నల్లులు!" ఇద్దరం నవ్వుకొన్నాము. కొద్దిగా ఆందోళన కలుగజేసినా, చాలా నవ్వుతో తగిన రీతిగా వ్యవహారం నడిపాడు. బావమరుదుల హాస్యం ఇలా వుంటుంది.

బావమరుదుల హాస్యం ఆనుపూర్విక సంప్రదాయమే అయినా ఆ వ్యవసాయం బాగా సాగలేదు. హాస్యం ఏపుగా పెరగనూలేదు. ఫలపుష్ప భరిత సుందరమూ కాలేదు. గిడసబారిపోయి, మరుగుజ్జుతనమును పొందింది. ఒక్కొక్కప్పుడు ఆ మొరటు హాస్యం అశ్లీలస్ఫోరకంగానూ, అమంగళకరంగానూ కూడా వుంటుంది.

గాలివానవచ్చింది. తెల్లవార్లూ బ్రహ్మాండమైన గాలితో వర్షం కురిసింది. బావమరిది వరుస అయిన ఒకాయన - మంచి పండితుడు కూడా - వచ్చి యోగక్షేమం విచారించే హాస్యపుధోరణి ఇది: "ఏమమ్మా అక్కయ్యా! బావ ఇంకా బ్రతికే వున్నాడా? మొండి ఘటంలే!...నీ సూత్రంకూడా గట్టిదిలే," అని పకపకా నవ్వాడు-పాపం ఆయన చాలా మంచివాడు. సుహృదయుడు. అయితే ఏమి!? హాస్యం అనేసరికి మోటు తనము వచ్చింది. ఏదైనా సాహిత్య విషయకమైన

(47-వ పేజీ చూడండి)


మెరయుచు పొంగే
ఈనో
కడుపులోని
అస్వస్థతలను
ఎనిమిది
సెకెండ్లలో
పోగొట్టును!



అజీర్ణము, గుండెమంట లేక కడుపు ఉబ్బరం, ఏదయినా దీనితో ఉపశమనము కలుగును!

ఒక గ్లాసెడు మెరయుచు పొంగే ఈనో ఫ్రూట్ సాల్ట్ మీరు పుచ్చుకుంటే ఎనిమిది సెకెండ్లలో మీ కడుపులోని అస్వస్థత నయమగును. మీరు పరకడుపున కొంచెము ఎక్కువ మోతాదు త్రాగుతే, ఈనో సౌమ్యముగ, నిశ్చయమైన గుణము కలిగించే విరేచనముల మందుగా పనిచేయును. ఎల్లప్పుడూ ఈనో ఒక సీసా మీ యింట్లో ఉంచుకోండి.

ఈనో 'ఫ్రూట్ సాల్ట్'

ఆమ్లనిరోధకమైన మెరయుచు పొంగే పానీయము

'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు

మోసగించుటకు
వీలులేకుండా
సీలుచేయబడిన
క్రొత్త సీసాలలో
యిప్పుడు
అమ్మకమునకున్నది
(2 సైజులలో దొరకుతోంది)




గ్రూప్ లాబొరటరీస్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్.

# ★ బావామరదులు ★

(11-వ పేజీ తరువాయి)

ప్రసంగం రానీయండి ఆయన మనోహరమైన సంభాషణ నడుపగలడు.

ఆయన సంగతి అట్లా వుంచండి. తెనాలి రామకృష్ణుడు ఎంతటి ప్రతిభావంతుడు! ఎంతటి రసజ్ఞుడు! ఆయన నోటివెంట వచ్చిన హాస్యపు పలుకు ఎంత మనోజ్ఞంగా, ప్రతిభావంతంగా వుండాలి! తిమ్మన కవి తూగుటుయ్యాలపై కూర్చుని ఉన్నప్పుడు, రామకృష్ణకవి వచ్చాడు. వాళ్లిద్దరికీ బావామరదుల వరస. "బావా ఊతునా!" అన్నాడు. తిమ్మన అంగీకార సూచకంగా తలవూపేసరికి రామకృష్ణుడు బావగారిపై తుపుక్కున ఉమిసి శ్లేషార్థాన్ని క్రియాపూర్వకంగా సాధించాడు. ఊహ ఏమంత రసవంతంగా లేదు. రామకృష్ణుడంతటి మహాకవి ఇంతటి మోటుహాస్యం నడిపాడంటే నవ్వవలసింది పోయి ఏడ్వవలసివస్తుంది. ఇది జుగుప్సాకరంగా ఉంది; ఏహ్యంగానూ వున్నది. అసలు క్రియాజన్యహాస్యమే ఉత్తమమైనది కాదు. అందులో మరీ హీనంగా ఉంది. అంగడీసు, ఆక్షేప్తుడూ కూడా సంతోషంతో నవ్వుకోగలదిగా ఉండాలి హాస్యపు పలుకు: అప్పుడే అది ఉత్తమమైనది కూడా అవుతుంది. బావ మరదినైనా, భార్యనైనా పూలగుత్తితో తాడనం చేస్తే అందంగా ఉంటుంది గాని, బర్రె పలుపులో బాదితే, అందులో అందమా! అది హాస్యమా!

ఇరవయ్యో శతాబ్దం వచ్చిందాకా, ఆంధ్రుల హాస్య ప్రసంగాలు అల్లాగే ఉష్ణుండేవి. ఇప్పటి సంగతి వేరు. బావమరుదుల మధ్య మనోజ్ఞమైన హాస్యపు పలుకులు దొర్లుతూ ఉంటవి.

ఒక గృహస్థు ఇంటికి ఒక పెద్ద మనిషి వచ్చాడు. గృహస్థు ఆయనతో కాసేపు మాట్లాడాక ఆయన వెడతానని లేచినప్పుడు, తానుకూడా లేచి వీధి గుమ్మందాకా అతనితో నడిచి పంపించి వచ్చాడు. ఆయనవచ్చేసరికి ఆయన బావమరిది తన అక్కగారి దగ్గరకూర్చుని కాఫీతాగుతూ ఏదో మాటలు చెపుతూ నవ్వుతున్నాడు.

ఇంటాయనను చూడడముతోనే గృహిణి నవ్వుతూ అన్నది: "ఏమండీ శ్రమపడి అంత దూరం పంపించి వచ్చారే... కాఫీ చల్లారిపోతున్నది తెలియదా?" ఆయన ఏమీ సమాధానం చెప్పక ఊరుకున్నాడు. ఇంతలో ఆయన బావమరది ధ్వనివ్యంజకంగా అన్నాడు. "అక్కయ్యా, బావ సంగతి నీకు తెలియనిదా? గేటుదాకా కాదు వీధి మలుపుదాకాకూడా పంపించివస్తాడు. అవసరమని తోస్తే, ఎవరైనా ఇంటికివస్తే వారిని ఆహ్వానించడముకంటే, సాగనంపడమే బావకు ఎక్కువ ఇష్టం" బాగుంది. ఇది సుకుమారంగా వుంది. పరిహసింపబడిన వాడు, పరిహాసకుడు కూడా కలిసి నవ్వుకోవచ్చు, ఎవ్వరికీ గుచ్చుకోదు. శిరీషకుసుమపేశలత్వము కలిగివున్న హాస్యము ఇది. ఈ రోజులలో బావ మరదుల హాస్యం సంస్కృతి, విద్యగల కుటుంబాలలో మాత్రం ఇలాగ ఉంటుంది.

బావమరదులు ఒకరినొకరు హాస్యం ఆడుకోవచ్చుననే సంప్రదాయం ఒకటి వుండబట్టే ఇటువంటి హాస్య సంపద మనకు లభిస్తున్నది. దీనికి, అనగా, ఇట్టి సాంఘిక మర్యాదలను ఏర్పరచినందులకు మనము మన సంఘాన్ని అభినందించాలి.


నా స్నేహితుడు పెళ్ళిఅయిన కొత్తరోజులలో గుంటూరులో ఉంటూ వుండేవాడు. అప్పటికి చాలా చిన్నతనం ... ఇల్లు కనిపెట్టుకొనివుండి 'హర్ మెజస్టీస్ సర్వీసు'లో అహర్నిశాలు పడివుండడము అతనికి ఇంకా పట్టుబడలేదు. పాఠశాలలో పని అయిపోయినతరువాత, అటునుంచే స్నేహితుల ఇళ్లకు వెళ్ళి వాళ్ళతో చాలాసేపు ప్రొద్దుపోయినదాకా, కులాసాగా కాలక్షేపంచేసి ఇంటికి ఆలస్యంగా వస్తూవుండేవాడు.

ఈ పరిస్థితి ఆయనభార్యకూ, పెద్ద బావమరదికీ కూడా కష్టగాఉండేది. చిన్న బావమరది ఒకాయన ఉండేవాడు. పదునాలుగు సంవత్సరముల వయస్సుగల కుర్రవాడు. వాడుమటుకు బావగారు ఆలస్యంగా రావడము మనస్సులో పెట్టుకొని, తనూ ఆలస్యంగా వస్తూవుండేవాడు. కుర్రవాడు కొంపకు వేళకురాకుండా తిరుగుతున్నాడని తెలిసికొని ఆ కుర్రవాడిని అదుపులో పెట్టాలని ఒకరోజున గట్టిగా చీవాట్లువేసి చివరకు "ఓరీ, నీవు చెడుమార్గానపడి, ఎందుకూ పనికిరాకుండా పోతున్నావు," అన్నాడు. కుర్రవాడు వినయంతో తల వంచుకొన్నాడు. అంతటితో ఊరుకోక, "తెలుస్తున్నదా నేను చెప్పేమాట?" అన్నాడు. వాడు తల వూపాడు. "ఏమి తెలిసింది?" అని తరిచి ప్రశ్నించాడు.

"నేను ఎందుకూ పనికిరాకుండా పోతున్నానని తెలిసింది," అని కుర్రాడు బుక్కున ఏడ్చాడు. ఆయన తృప్తిపడి, "చదువుకో పో..." అని కుర్రవాణ్ణి పంపి,


మెక్లీన్సు యింతకు

ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును!



# బావమరదులు

తాను చాలామంచి పని చేసినట్లు అంతా అనుకుంటున్నారో లేదో తెలుసుకోడానికి గర్వంగా భార్యవంకా, పెద్దబావమరది వంకా చూశాడు. నిజానికి మంచిపనే చేశాడు. కోప్పట్టను మంచిదే. కాని తన సంగతి ఏమిటి? "తానూ ఆపనే చేస్తున్నాడే? ఆయనకు చెప్పేవాళ్ళు యెవరు!" అని ఆమెగారు అనుకొన్నది. పైకి మాత్రం "మంచిపనే చేశారు; నిజమే, వాడు ఎందుకూ పనికిరానివాడుగా అయిపోతున్నాడు," అన్నది.

అక్కడేవుండి, అదంతా చూస్తూ వింటూన్న పెద్దబావమరది, "నిజమే నే అక్కయ్యా! కాని మనకంటే కాస్తనయం కదూ?"...అన్నాడు, బావగారి వంక చూస్తూ, "వాడికి తాను చెడిపోతున్నట్టు జ్ఞానమైనా వున్నది. బావగారికి అది లేదు అన్నమాట!" ఎంత నాజూకుగా అన్నాడు. మందలింపుకు మందలింపూ ఉంది; హాస్యానికి హాస్యమూ వుంది. ఇటువంటి బావమరదులు, మందలింపులు జీవితానికి పన్నీటి జల్లులు.

పువ్వులోని పరిమళమువలె, మిత్రుని వాక్కులలో వుండే అమృతమువలె, ఇవి మనోజ్ఞమైన సరసాలు. ఇంకొక గృహస్థు బావమరది, మరొక తమాషా పద్ధతిలో బావగారిని మృదువుగా మందలించాడు. ఆయన ప్రతిదినమూ రాత్రి తొమ్మిదిన్నర, పదింటికి గాని ఇంటికి వచ్చేవాడు కాదు. అంతవరకు కనిపెట్టుకొని కూర్చోవడము భార్యకు కష్టంగా ఉండేది. పిల్లలు ఆయన వచ్చేసరికి నిద్రపోతూవుండేవారు. పొద్దున పిల్లలు నిద్రలేవటానికి పూర్వమే ఆయన స్నానాది కృత్యములు నెరవేర్చుకొని, కాఫీ త్రాగి పనిలోకి వెళ్ళిపోయేవాడు. ఇల్లాగ సంవత్సరాలు గడచిపోయినవి. పిల్లలు తండ్రిని చూచి ఎన్నాళ్ళయిందో!

బావమరది ఒక మంచివుపాయం ఆలోచించాడు: ఆరోజు పిల్లలనుతల్లిమధ్యాహ్నం బాగా నిద్రపుచ్చి సాయంత్రం అలంకరించి మంచి దుస్తులు వేసింది.

మేనమామ వాళ్ళను దగ్గర కూర్చోబెట్టుకొని కబుర్లు చెబుతూ బావగారు వచ్చిందాకా నిద్రపోనీయలేదు బావగారు రావడంతోనే పిల్లలందరినీ వరుసగా నుంచోబెట్టి వాళ్ల తండ్రిని చూపిస్తూ, "నాయనా మీ తండ్రి! చాలా యోగ్యులు. పేరు సుబ్బారావుగారు. డబ్బు కూడా చాలా సంపాదించారు" అని చెప్పి, ఎరుకపరచి, "నమస్కరించండిరా!" అని బావగారితో, "వీరుసుబ్బారావుగారి పిల్లలు" అని చెప్పాడు. సుబ్బారావుగారు కూడా హాస్యప్రియుడు కావడంచేత చాలా సంతోషించినట్లు ముఖంపెట్టి "అల్లాగా! చాలా సంతోషం. వినడమేగాని ఈ పిల్లలను ఎప్పుడూ చూడలేదు. సుబ్బారావుగారు చాలా ధన్యజీవి వారిని అభినందిస్తున్నాను" అని భార్యవంక తిరిగి "ఈబిడ్డల తల్లిగారు తమరేనా?" అని చిరునవ్వు నవ్వి, బావమరదివంక తిరిగి "ఈరోజు సుదినం. ఈ కుటుంబంతో పరిచయమైనందులకు నేను చాలా గర్వమునూ సంతోషమునూ పొందుతున్నాను" అన్నారు. సరదాకు బావమరది ప్రారంభించిన నాటకము చివరిదాకా లాగినాక, ఆయనకు ఆవిషయం చక్కగా అర్థమైంది. మర్నాటినుంచి చాలా పెందలాడే ఇంటికి రావడము మొదలు పెట్టాడు. భార్యగాని, బావమరదిగాని, మరదలుపిల్లగాని వేళాకోళము చేసినా, హాస్యమాడినా ఇట్లా వుండాలి. అంతేగాని ఒకరిపై ఒకరు రాళ్ళవంటి హాస్యపు పలుకులు విసురుకోవడము హాస్యమంటే ఏమిటో ఎరుగని ఆరామకృష్ణకవికి, తిమ్మనకవికే సరిపోయింది.

ఈ బావమరదుల హాస్యవచన ప్రతివచనములవలన ఇంట్లోవున్న అందరూ అనురాగం కలవారు అవుతారు. ఒకరియెడల ఒకరికి సానుభూతీ, అనురక్తీ ఏర్పడుతవి.

బావమరది పరిహాసోక్తులకు ఇంటావిడ ఇసిరింతలు, మరదలుపిల్ల దిసంతులు, అత్తగారి అణకింతలు, స్నేహితుల కోడిగాలు కూడా తోడైతే గృహం నందనవనం, స్వర్గధామము కావడానికి సందేహం లేదు.

ఈ సాంసారిక హాస్యమువలన తృప్తీ, ఆనందము కలుగుతున్నవి. హాస్యవచనములయందు అనురక్తి వృద్ధి అయినకొద్దీ, హృదయనైర్మల్యమూ, రసగ్రహణపారీణతా, ఆరోగ్యమూ ఎక్కువ అవుతవి. ఈ సాంసారిక హాస్యమే లేకపోతే ముక్కు పొడిగించుకొని ఒకరు, మూతిముడుచుకొని ఒకరు, కోపాలతో ముడుచుకుపోయిన ముఖాలతో కుటుంబములోనివారంతా ఎడముఖము పెడముఖముగా వుంటారు.

ఈస్థితిని పోగొట్టి అందరి ముఖాలను వికసింపచేయగల శక్తి ఈ సాంసారిక హాస్యానికి వున్నది. విచ్చిన తామరపువ్వులతో భాసించే నిండైన తటాకము, వికసించిన ముఖాలతో హాసించే కుటుంబము ఈ రెండే ఈ దుఃఖభూయిష్ఠమైన ప్రపంచంలో వున్నవారికి, స్వర్గసౌఖ్యాన్ని ఊహించుకోటానికి తోడ్పడే ఆధారాలు

—విజయవాడ రేడియో సౌజన్యంతో]


మలబద్ధకము
మిమ్ము క్రుంగదీయుచున్నదా?




కాని మలబద్ధకము చాలా బాధ గలిగించు వ్యాధి అది మిమ్ము క్రుంగదీస్తుంది మాంద్యం కలిగిస్తుంది నిరుత్సాహుల జేస్తుంది అయినా ప్రపంచంలో లక్షలాది ప్రజలు ఒక్కదినం కూడా బాధపడలేదు ఇందుకు కారణం అతి సులభమైన నమ్మకమైన మందు బ్రూక్లాక్స్ కనిపెట్టుటే. రుచికరమైన యీ చాకొలెట్ వంటి మందు మల విసర్జనం మామూలుగా కలిగించి మీ శరీరంలోని అపరిశుద్ధమును తీసివేయును నిద్రకు ముందు ఒక చిన్న ముక్క తీసికొని, దీనివలన కలిగే లాభాన్ని మరునాడు అనుభవించండి మీరు ఎక్కువ ఉత్సాహంగా, తాజాగా, శక్తివంతంగా వుండగలరు మీరు చాలా మెరుగుగా కన్పిస్తారు

బ్రూక్లాక్స్
మిమ్ము రాత్రికి రాత్రి
సరిదిద్దును
(వెస్ట్ మినిస్టర్ లాబొరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి నిర్మాణము)

ఇండెంటింగు ఏజంట్లు ఓరియంటల్ మర్కెంటైల్ ఏజన్సీ, మద్రాసు-1,
బ్రాంచి: 17/117 నాగేశ్వరరావురోడ్, విజయవాడ-2